2024(1)THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్

గౌరవ న్యాయమూర్తి కె. సురేందర్

క్రిమినల్ అప్పీల్ నెం. 274/2011

తీర్పు తేది : 05.07.2024

మేతరి గంగాధర్

వర్సెస్

ఎ.పి.రాష్ట్రం తరపు ప్రాతినిధ్యం వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్, హైకోర్టు, హైదరాబాద్ పి. ఎస్., వెల్పూర్ ద్వారా

**తీర్పు :**

1. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304–II క్రింద నేరానికి సంబంధించి నిజామాబాద్ లోని సెషన్స్ జడ్జి తేదీ 05.10.2010 నాటి SC No.71/2010 లో నమోదు చేసిన నేరారోపణకు మరియు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 2,000/- జరిమానా చెల్లించాలని శిక్ష విధించినందుకు వ్యధితుడైన అప్పీలుదారుడు/నిందితుడు ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేశాడు.

2. అప్పీలుదారుడి తరపున న్యాయవాదిని మరియు ప్రతివాది–రాష్ట్రం తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు విన్నాము.

3. క్లుప్తంగా, ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, 21.09.2009 న, మధ్యాహ్నం 3:30 గంటలకు, అప్పీలుదారు మరణించిన వ్యక్తిపై దాడి చేసి, అతని తలపై బండికట్టుగొయ్య తో గాయపరిచాడు. దీంతో అతను గాయపడి అక్కడికక్కడే మరణించాడు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

4. 29.09.2009 న, అప్పీలుదారుని గ్రామంలో అరెస్టు చేసి, విచారణలో, అతను నేరానికి పాల్పడినట్లు అంగీకరించి, పోలీసులను తన ఇంటికి తీసుకెళ్లి, దేనితోనైతే అతను మృతుడిపై దాడి చేశాడని ఆరోపించబడినాడో అనగా M.O. 5 అనగా కార్ట్ పెగ్ ను అందచేశాడు. కార్ట్ పెగ్ అనేది చెక్క ముక్క, ఇది ఎద్దుల బండి నుండి చక్రం బయటకు రాకుండా చూచుటకు చక్రానికి అమర్చబడి ఉంటుంది.

5. దర్యాప్తు ముగిసిన తరువాత, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 302 కింద ఛార్జ్ షీట్ దాఖలు చేయబడింది. గౌరవనీయ సెషన్స్ జడ్జి ఐపిసి సెక్షన్302 కింద అభియోగాలు మోపారు. ప్రాసిక్యూషన్ తరపున సాక్షులు PWs.1 నుండి 12 వరకు మరియు Exs.P1 నుండి P24 వరకు గుర్తించినారు M.Os నెం.1 నుండి 5 వరకు, వీటిలో M. O. 5 అనేది కార్ట్ పెగ్, వీటిని కూడా ప్రాసిక్యూషన్ రికార్డులో ఉంచినారు.

6. ప్రాసిక్యూషన్ కు ప్రధాన సాక్షి పిడబ్ల్యు1. అతని సాక్ష్యము ప్రకారం, మరణించిన వ్యక్తి అతని తమ్ముడు. అతను మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన ఇంటికి వెళ్ళినప్పుడు, తన సోదరుడు చింత చెట్టు కింద చనిపోయి ఉన్నాడు, అప్పీలుదారు ఆ స్థలంలో ఉన్నాడు. పిడబ్ల్యు1 మరియు ఇతరులను చూసి అప్పీలుదారు పారిపోయాడు. పిడబ్ల్యు1 భార్య అయిన పిడబ్ల్యు2 యొక్క సాక్ష్యము కూడా ఇదే. ప్రాసిక్యూషన్ ప్రకారం నిందితుడు చేసిన అసలు దాడికి ప్రత్యక్ష సాక్షి అయిన పిడబ్ల్యు 7 తో సహా ఇతర సాక్షులందరూ ప్రాసిక్యూషన్ కేసును వ్యతిరేకించారు.

7. సెషన్స్ జడ్జి ప్రధానంగా ఘటనా స్థలంలో నిందితుడి ఉనికి మరియు PWs.1 & 2 చూసి పారిపోవడం మరియు M.O.5-కార్ట్ పెగ్ వసూలు చేయుట ఆధారంగా తన తీర్పుకు ఆధారంగా చేసుకున్నాడు. అప్పీలుదారు సూచన మేరకు పేర్కొన్న కార్ట్ పెగ్ను స్వాధీనం చేసుకున్నారు. తదనుగుణంగా, భారత సాక్ష్య చట్టము సెక్షన్ 27 క్రింద ఇది ఆమోదించదగినదని కోర్టు గుర్తించింది. మరణించిన వ్యక్తికి, నిందితుడికి మధ్య వివాదాలు ఉన్న నేపథ్యంలో, మరణించిన వ్యక్తిపై దాడి చేసి, గాయపరిచినది అప్పీలుదారుడే అని నిర్ధారించడానికి పరిస్థితులు సరిపోయాయని కోర్టు కనుగొంది, ఫలితంగా అతను మరణించాడు. ప్రత్యక్ష సాక్షి-పిడబ్ల్యు 7 యొక్క వ్యతిరేక వివరణ ఎటువంటి పర్యవసానాన్ని చూపదు.

8. సాక్షుల సాక్ష్యము వెనుక అనేక వైరుధ్యాలు ఉన్నాయని అప్పీలుదారు తరపున హాజరైన న్యాయవాది సమర్పించారు. నిజానికి ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరు.ప్రాసిక్యూషన్ ఆధారపడే ఏకైక ప్రత్యక్ష సాక్షి, ప్రాసిక్యూషన్ కేసును వ్యతిరేకించాడు. ప్రాసిక్యూషన్ ఆరోపించినట్లుగా దౌర్జన్యముని చూసిన ప్రత్యక్ష సాక్ష్యము లేనందున, కేవలం అతను ఘటనా స్థలం నుండి పారిపోయడం అనే కారణంతోనే నేరారోపణను కొనసాగించలేము.

9. మరోవైపు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సెషన్స్ జడ్జి తగిన కారణాలను ఇచ్చారని మరియు స్వాధీనం చేసుకొను మరియు ఉద్దేశ్యం యొక్క పరిస్థితుల ఆధారంగా, సెషన్స్ జడ్జి అప్పీలుదారుని సరిగ్గానే దోషిగా నిర్ధారించారని సమర్పించారు.

10. PWs.1 మరియు 2 మృతునికి దగ్గరి బంధువులు. వారి ప్రకారం, నిందితుడు మరియు మృతుడి ఇంటి మధ్య ఉపయోగించిన భూమికి సంబంధించి వివాదం ఉన్నందున ఒక పంచాయతీ జరిగింది. అప్పీలుదారుడు మరణించిన వ్యక్తిపై పగ కలిగి, తదనుగుణంగా అతనిపై దాడి చేశాడు. అయితే, ఆరోపించిన ఉద్దేశ్యం గురించి సాక్షులు మాట్లాడినప్పటికీ, PWs.1 మరియు 2 సాక్ష్యముల నుండి చూసినట్లుగా, వారు ఘటనా స్థలానికి వెళ్ళినప్పుడు, పిడబ్ల్యు.1 సోదరుడు చింత చెట్టు కింద నేలపై పడి ఉన్నాడు మరియు నిందితుడు అక్కడే ఉన్నాడు, అయితే, అతను సంఘటన స్థలం నుండి పారిపోయాడు. వివాదాల కారణంగా అప్పీలుదారు గాయాలకు కారణమై ఉండవచ్చని అనుమానిస్తూ, ఫిర్యాదు దాఖలు చేయబడింది.

11. Ex.P1 లో, PWs.1 మరియు 2 లు సంఘటన స్థల సమీపానికి వెళ్ళినప్పుడు అప్పీలుదారు సంఘటన స్థలంలో కనిపించాడని ఎక్కడా ప్రస్తావించబడలేదు. PWs.1 మరియు 2 సంఘటన స్థలానికి వెళ్ళినప్పుడు, వారు చెట్టు కింద గాయాలతో పడి ఉన్న మరణించిన వ్యక్తిని కనుగొన్నారని Ex.P1 లో ప్రత్యేకంగా పేర్కొనబడింది. ఘటనా స్థలంలో నిందితుడు ఉండటం అనేది తదుపరి పరిణామం. ఇంకా, ఉద్దేశపూర్వక అంశానికి సంబంధించి కూడా పిడబ్ల్యు1 వారి గృహాల మధ్య ఒక దారికి సంబంధించి మృతుడు మరియు నిందితుల మధ్య ఒక 'పంచాయతీ' జరిగిందని మరియు మృతుడు నిందితులను బెదిరించాడని అంగీకరించారు. నిందితు ఉనికి మరియు వారి మధ్య వివాదాలు రెండూ తదుపరి పరిణామాలు, ఇవి నేరారోపణకు ఆధారం కాదన్న ఆధారం పై విచారణ న్యాయస్థానం నేరారోపణను నమోదు చేసింది.

12. అప్పీలుదారుడు 29.09.2009 న అరెస్టు చేయబడినాడు. 21.09.2009 మరియు 29.09.2009 ల మధ్య ఏ దర్యాప్తు జరిగిందనే దానిపై దర్యాప్తు అధికారి ఎటువంటి కారణాలు చూపలేదు. అప్పీలుదారుడు అదే గ్రామానికి చెందినవాడని, అతను పరారీలో ఉన్నాడని సాక్షులు ఎవరూ పేర్కొనలేదు. వాస్తవానికి, PW.12-దర్యాప్తు అధికారి ప్రకారం, అప్పీలుదారున్ని అతని ఇంటి నుండి అరెస్టు చేశారు. అప్పీలుదారుడు తన ఇంట్లో 8 రోజులు మరియు అదే గ్రామంలో ఉండి ఉంటే, ఎందుకు అరెస్టు చేయలేదని చాలా అనుమానాస్పదంగా ఉంది. ఎం. ఓ. 5 ను స్వాధీనం చేసుకోవడం వల్ల ఎటువంటి ఫలితం ఉండదు, ఎందుకంటే ఎం. ఓ. 5 పై ఎటువంటి రక్తం కనుగొనబడలేదు. మృతుడిపై దాడి చేసిన తరువాత, నిందితుడు తన ఇంట్లోనే ఉండి, తనతో పాటు ఎం. ఓ. 5 ను కూడా ఇంట్లో ఉంచడమనేది అసంభవం.

13. పైన పేర్కొన్న పరిస్థితులలో, మరణించినవారి పై దాడికి సంబంధించి ప్రాసిక్యూషన్ కథనాన్ని విశ్వసించడానికి గణనీయమైన సాక్ష్యమేది లేనందున, ఘటనా స్థలంలో నిందితుడి ఉనికి మరియు మరణించిన వారితో విభేదాల పరిణామాలు, అప్పీలుదారుడికి సందేహం పెరగడానికి దోహదపడుతుంది.

14. తదనుగుణంగా, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304-II కింద నేరానికి సంబంధించి తేదీ 05.10.2010 నాటి S.C.No.71/2010 లో నిజామాబాద్లోని సెషన్స్ జడ్జి నమోదు చేసిన నేరారోపణ మరియు శిక్షను కొట్టివేస్తూ ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ అనుమతించబడినది. అప్పీలుదారుడు/నిందితుడు జామీనుపై ఉన్నందున, అతని జామీను బాండ్లు విడుదల చేయబడినాయి.

కొనసాగింపుగా, ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా పెండింగ్లో ఉంటే అవి కూడా ముగిసివేయబడినాయి.

భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304-II కింద నేరానికి సంబంధించి తేదీ 05.10.2010 నాటి S.C.No.71/2010 లో నిజామాబాద్లోని సెషన్స్ జడ్జి నమోదు చేసిన నేరారోపణ మరియు శిక్షను కొట్టివేస్తూ ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ అనుమతించబడినది.

★★★★★